# ★ పాడు లోకం

— శ్రీ —

యడవల్లి ధనంజయ్యరావు

మోహనరావు స్వగ్రామము నెల్లూరుదగ్గఱనున్న చిన్నపల్లెటూరు. మోహన్ తల్లిదండ్రులు తమకున్నకొద్ది ఆస్తినిమోహన్ బి. యేకే తగలేసిరి. మోహన్‌కు చిన్ననాడే పెండ్లిచేసిరి. మోహన్ భార్య పద్మ కాపురమునకుకూడవచ్చెను. కొడుకు పెద్దచదువు చదివి పెద్దఉద్యోగస్థుడై తమని బ్రతికించునుకదాయని మోహన్ తల్లితండ్రులు ఆశపడిరి కాని వారికోరికలు ఫలించలేదు. మోహన్ ఎన్ని ధరకాస్తులు పెట్టుకున్న ఉద్యోగము దొరకలేదు. ఒకపూట తిని, రెండోపూట ఉపవాసము వుండేస్థితి మోహన్ కుటుంభమునకు ఏర్పడింది. వృద్ధుడైనతండ్రి కూలిచేసి పావలడబ్బులు తెస్తే సంగటికాచుకొని తాగేవారు. మోహన్ తల్లి దండ్రులు యీ కష్టము చూడలేక దిగులుచే చనిపోయిరి. మోహన్ దిక్కులేని ఆ గ్రామమునందు వుండుట యిష్టములేకవున్న స్వంతయింటిని 200 రూపాయలకు విక్రయించి తన భార్యతో మద్రాసుచేరెను. సాహుకారుపేటలో 4 రూపాయిలకు చిన్న యిల్లు తీసుకొనెను. మోహన్ అనుకూలవతియయిన ఇల్లాలు పద్మావతి. భర్తకష్టములలో భాగము పంచుకొనుచు భర్తమనస్సు కెట్టికష్టము కలగనీయకుండ సదా ప్రయత్నించుచుండెడిది. మోహన్ ఉద్యోగముకోసం దగ్గఱనున్న డబ్బు అయిపోవస్తూంది. పద్మా అప్పటికి 7 నెల్లలగర్భిణీ. మోహన్ కాపురమువున్న యింటి దగ్గఱనున్న మిల్లుమేనేజరైన గుప్తగారు కారుమీద పోతూ పద్మని చూచినాడు. గుప్తగారికి పద్మ సౌందర్యము చూడగనే కళ్లు చిమ్మగిల్లాయి. మరునాడు జవానుద్వార మోహన్ పిలిపించి ఎంతో దయాగలవాడుగా మాట్లాడి, తన మిల్లులో 20 రూపాయల పని యిచ్చెను. మోహన్ యింటికివచ్చి తన వుద్యోగ విషయము చెప్పగా పద్మ ఎంతో సంతోషపడెను. ఆరాత్రి ఆ దంపతుల ఆనందమునకు అంతులేదు. మరునాడు ఉద్యోగమందు ప్రవేశించెను. గుప్తగారు మోహన్‌మీద ఎంతో ప్రేమవున్నట్లు నటించుచుండెడివాడు. కొన్ని రోజులకు పద్మకు చక్కని మగశిశువు కలిగెను. ఆ శిశువును ఎంతో గారాభముగా పెంచుకొనుచు, గుప్తగారిదయకు ఎంతో మురిసిపోతూ వుండేవారు ఆ అమాయికదంపతులు. అది ఎండకాలము మిల్లులో నైటువర్కు వున్నదని మోహన్‌ను పిలిపించిరి. ఆరాత్రి 12 గంటలకు గుప్తగారి జవానుఅయిన సుబ్బయ్య మోహన్‌యింటికివచ్చి, అదృర్థగా పద్మమ్మ పద్మమ్మగారు యని నిద్రలేపి, మోహన్‌రావుగారు మిషనులో పడిపోయారని చెప్పగానే పద్మ నిలువన పడిపోయెను. సుబ్బయ్య పద్మనిలేపి బండిమీద కెక్కించుకొని, సుందరమైనబంగాళీలోనికి తీసుకొని పోగా, సుబ్బయ్య మిల్లులాగ లేదేయని అడగగా, మోహన్‌రావుని డాక్టరుగారియింటికి తీసుకొని వచ్చినారని పద్మని ఆ బంగాళీలోనికి తీసుకొని పోయెను. అక్కడ సందడి ఏమిలేదు. శృంగారముగా అలంకరించిన ఆగదిలో మెత్తనిపరుపుపైవుండిన గుప్తగారినిచూడగనే పద్మా ఆశ్చర్యపోయెను. మోహన్ ఏడియని వెనక్కి తిరిగిచూడగా సుబ్బయ్య లేడు. పద్మా మోసం అని గ్రహించి వెనక్కి తిరిగిపోగా, గుప్త నవ్వుతూవచ్చి పద్మాచెయ్యి పట్టుకొనెను. పద్మా బలవంతముగా గుప్తచెయ్యివదిలించుకొని రోడ్డుమీదకు వచ్చెను. ఎన్ని నీతులుచెప్పిన వినక ఆ దుర్మార్గుడు ఆయిల్లాలిని బలవంతపెట్టుచుండగా అక్కడనే వున్న కెన్న కెనాల్‌లోకి బిడ్జిపైనుండి దూగపోవుచున్నసమయమునకు, తనపనిముగించుకొని, ఆ దారివే వస్తూన్న మోహన్ ఆదృశ్యముచూచి పరుగెత్తుకొని వచ్చేలోపుగనే, పద్మా బిడ్జిపైనుండిదూకెను. మోహన్ కోపములో పారిపోతున్న గుప్తని తన దగ్గఱనున్న కర్రతోకొట్టగా, గుప్త ఆ దెబ్బతో చెట్టుకూలినట్లు కూలెను. ఇంతలో గుప్తగారినౌకరులువచ్చి పట్టుకున్న పోగా తప్పించుకొని యింటికిరాగనే తన చిన్నికుమారుడు ఏడుస్తూండెను. మోహన్ భయాశ్చర్యతో పద్మాపద్మా యని ఆ చుట్టుప్రక్కలంతయు వెతికెను. గుప్తగారు ఆస్పత్రియందుచేరి, మోహన్ తనదగ్గఱ

డబ్బుకాజేయాలని తనబంగాళాలలోనికి వచ్చి కూని చేసిపోయినట్లు పోలీసులకు రిపోర్టుయిచ్చెను. మోహన్ తనకుమారుడు ఏడుస్తూంటే ఎత్తుకుపోయి అమ్మోవారు ఎవరన్న కనబడతారని బజారు బయలుదేరెను. పాపం రాత్రి ఎవరో ఆస్త్రీకి దిక్కులేనిచావు ప్రాప్తించిందని అనుకొంటూ పోతూవుండగా, బిడ్జిదగ్గఱ జనముమూగి ఏమిట్లోచూస్తూండగా, మోహన్ అక్కడవున్న జనమల్లా త్రోసుకొనివెళ్ళి అక్కడపడివున్న శవముచూచి కెవ్వున అరిచి పడిపోయెను.

అదేసమయమునకు పోలీసులు వచ్చి మోహన్‌ను అరెస్టుచేసి తీసుకొనిపోయిరి. గుప్తగారికి ద్వీపాంతర వాసశిక్ష విధించిరి. మోహన్ కోర్టునుంచి కారులో తీసుకొని వస్తూంటే, కారుమీదనుంచి దూకగనే గుండెకు దెబ్బతగిలి, నెత్తురు క్రక్కి, మరణించెను.

మోహన్ చనిపోయిన 6 నెలలుతర్వాత గుప్త గారికి పిచ్చి ఎత్తినదని, తనకున్న యావత్తు ఆస్తిని మోహను కుమారుని పేర వ్రాసినాడని, ఆ దిక్కులేని మోహన్ కుమారుని ఆస్తికి గవర్నమెంటువారే గార్డెను వుండి, ఆ బాలుని సంరక్షించుచుండిరని తెలిసింది.

శక్తిమయీ

శక్తి,
పటుత్వం,
ఉత్సాహం,
ఇస్తుంది.

సూరజ్ ఫార్మసీ,
1/90, తిరువత్తియూరు హైరోడ్డు,
చాకలపేట, మదరాసు.

# లోకం పోకడ

శ్రీ రాబా బత్తుల వీరరాఘవయ్య

చలపతిరావు స్కూల్ ఫైనల్ వరకు చదివి తనకున్న భూమిని సాగుచేసికొంటూ కాలం గడుపుతున్నాడు స్వగ్రామంలో. న్యూస్ పేపర్లని తెప్పించేది అతనొక్కడే ఆ వూళ్లోకల్లా. అంచేత ఆవూళ్లోవాళ్లు పెద్దలు పిన్నలు అతనివద్దకువచ్చి రాజకీయాన్ని తెలిసికొంటూఉంటారు. ఎక్కడైనా ఏ ప్రసిద్ధనాయకుడి ఉపన్యాసమనివిన్నా అక్కడికి తప్పకుండా వెళ్లి తీర్తాడు చలపతిరావు. అతనంటే ఆ వూళ్లోవాళ్లందరికి ఓవిధమైన విలువ ఏర్పడింది.

వివాహమై సంవత్సరమౌతుంది. భార్యా కాపురానికి వచ్చింది. ఆమె కూడా విద్యావంతురాలే. భర్తవలెనే ఆమెకూడా స్త్రీ స్వాతంత్ర్యవాది. భానూ (చలపతిరావుభార్య) చలపతులిద్దరూ వాదనానుసారంగా క్రియలుకూడా జరుపుతున్నారు. యిద్దరూ కలిసి సినీమాలకివెళ్లడం, చలపతిరావు యింటికివచ్చే తనస్నేహితుల్ని భానుకి పరిచయం చేయడం, ఆమె కూడా వారితో స్వేచ్ఛగా పేపరుసంగతులూ యింకా విజ్ఞానదాయకమైన యితరసంగతులూ మాట్లాడ్డం జరుగుతూ వుంది.

ఈర్ష్యాయుతమైనలోకం యిదిచూచి పట్టలేకపోయింది. అనుదినం చలపతిరావుయింటికి, వచ్చే స్నేహితులకు భానుకి ఱంకులుకట్టడం సాగించింది.

భాను అత్తగారికి పూర్వ్వారాలు కాబట్టేమో భానూ చలపతులప్రవర్తనేమీనచ్చడంలేదు. వాళ్లతో రోజూ పోరాడుతూనేఉంటుంది. తనమాటలు వినడంలేదనేకక్షచేతేమో కోడలు వట్టి ఱంకుదనీ, కొడుకు వట్టి అబలుడని యింటింటా చాటడం మొదలెట్టింది.

ఏయిద్దరు ఏవిషయాన్నిగురించి మాట్లాడ్డానికూడినా భానూచలపతులవిషయంమాత్రం మాట్లాడకుండా విడిచివెళ్లరు. ఇంత తేలికైంది వాళ్ల సభ్యనడత ప్రజలదృష్టిలో.

కాలం మారింది. కొన్నాళ్లకు ఆ దంపతుల లక్ష్యమే వృత్తమమార్గ మనిపించింది ఆ వూళ్లోవారికి.